మహిళల అభ్యున్నతికి సీఎం కృషి

- అతివల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- నర్సంపేటలో మహిళా సమన్వయ సమితి భవనానికి శంకుస్థాపన

భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పెద్ది

నర్సంపేట, అక్టోబర్ 5: మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో గురువారం ఆయన మహిళా సమన్వయ సమితి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. 1990 సంవత్సరంలో మహిళలు నర్సంపేటలో పది రూపాయల పొదుపుతో సమన్వయ సమితిని ఏర్పాటు చేశారన్నారు. సమితి అంచెలంచెలుగా ఎదిగిందన్నారు. సమితి భవనానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 లక్షల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, అధ్యక్షురాలు చిలువేరు రజినీభారతి, కార్యదర్శి గొర్రె రాధ, గౌరవ అధ్యక్షురాలు పెరుక కరుణ, ఎస్‌కే ఖాజాబీ, వడ్లకొండ స్వరూప, ఆడెపు రమ, బొట్ల సరోజన, గాదె శైలజ, వాసం కరుణ, మండల కాంతమ్మ, దాసరి రమ, గుర్రం అరుణ, గుడుపూడి అరుణ, నాడెం ఇందిర, సుంకరనేని జానకి, తక్కళ్లపల్లి ఉమ, సుందరగిరి పుష్పలీల, వజినపెల్లి శారద, వేముల గౌరమ్మ, వహీద, వేల్పుల శ్రీలత, దార్ల చంద్రమ్మ, దార్ల రమాదేవి, నాయిని సునీత, ఓర్సు అంజలి, తాబేటి భారతమ్మ, చింతకింది సుజాత, ముల్కల ఇందిర పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే పెద్ది సూచించారు. నర్సంపేటలో ఛాయ సోషల్ సర్వీస్ సొసైటీ, ఎఫ్ఎంఎం సోషల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో 12వ వార్డులో ముస్లిం మైనార్టీ మహిళలకు 45 రోజుల ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఎమ్మెల్యే చేతులమీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికాభివృద్ధి సాధించాలని పెద్ది సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, కౌన్సిలర్లు పాషా, దార్ల రమాదేవి, కార్యదర్శి కోట డేవిడ్, కరుణ, అజయ్, కమల్, నాడెం శ్రీలత పాల్గొన్నారు.

సభాస్థలిని పరిశీలిస్తున్న అధికారులు

గువ్వలబోడులో సభాస్థలి పరిశీలన

నల్లబెల్లి, అక్టోబర్ 5: మండలంలోని కన్నారావుపేట శివారు గువ్వలబోడు వద్ద హార్టికల్చర్ రీసోర్స్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం సభ నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం గువ్వలబోడు వద్ద సభాస్థలిని రూరల్ సీఐ పుల్యాల కిషన్‌తోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపీపీలు బానోత్ సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ తంగెళ్ల నిర్మలా రవీందర్‌రెడ్డి, ఎస్సై నైనాల నగేశ్ పరిశీలించారు.

సీసీరోడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాయకులు

సీసీరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 5: గురిజాలలో గురువారం సీసీరోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ గొడిశాల మమత, ఎంపీటీసీ బండారు శ్రీలత, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గొడిశాల సదానందంగౌడ్, బండారు రమేశ్, మంచిక హరీశ్, అల్లి రవి, అల్లి రాజ్‌కుమార్, సాంబయ్య, రమేశ్ పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న సుధాకర్

పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ

చెన్నారావుపేట, అక్టోబర్ 5: జల్లి గ్రామంలోని రైతులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు పంట నష్టపరిహారం చెక్కులను గురువారం జల్లి రైతు వేదిక అధ్యక్షుడు యాట సుధాకర్ పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ కొర్ర రజిత, బోడ రంధాన్, సొసైటీ డైరెక్టర్ కొమ్మాలు, ఏఈవో రఘు, బాబు, భిక్షపతి, భాస్కర్, ప్రశీణ్, శ్రీను, భద్రయ్య, గాంధీ పాల్గొన్నారు.

ట్రాక్టర్ సంఘం నూతన కార్యవర్గం

ఖానాపురం, అక్టోబర్ 5: మండలకేంద్రానికి చెందిన ట్రాక్టర్ యాజమాన్య సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తక్కళ్లపెల్లి రమేశ్, ఉపాధ్యక్షుడిగా వల్లెపు శ్రీనివాస్, కోశాధికారిగా ఎడ్ల భిక్షంరెడ్డి, సభ్యులుగా సిరిపోతుల వీరస్వామి, బోగి సురేశ్, నామాల రవి, వరంగంటి దేవేందర్, కుందెనపల్లి వీరన్న, మొహినోద్దీన్, గౌరవ సభ్యులుగా శాఖమూరి హరిబాబు, ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, బొప్పిడి రంగారావు, పీ నరేంద్ర ఎన్నికయ్యారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మాదన్నపేట విద్యార్థి

నర్సంపేటరూరల్, అక్టోబర్ 5: రాష్ట్రస్థాయి రగ్‌బీ పోటీలకు మాదన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ముప్పారపు కేశవ ఎంపికైనట్లు హెచ్ఎం ఆలూరు రామచంద్రు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కేశవను పాఠశాలలో అభినందించారు. పీఈటీ నాడెం సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

బతుకమ్మ చీరెల పంపిణీ

చెన్నారావుపేట, అక్టోబర్ 5: ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరెలను గురువారం తిమ్మరాయిన్‌పహాడ్‌లో సర్పంచ్ కొండవీటి పావని-ప్రదీప్‌కుమార్ మహిళలకు పంపిణీ చేశారు. ఆర్‌బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ కొండవీటి ప్రదీప్‌కుమార్, రెడ్డి మాశి కిశోర్, గిరిబాబు, సతీశ్, నరేశ్, కిరణ్ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నర్సంపేట, అక్టోబర్ 5: ఆర్థిక అక్షరాస్యతపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్ అన్నారు. నర్సంపేటలో ధరణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీఈఏ ఫండ్ స్కీం ద్వారా స్వయం సహాయ సంఘాల మహిళలు, రైతులకు గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. లీడ్ బ్యాంక్ కోఆర్డినేటర్ భాస్కరాచారి, రమేశ్, సునీత, శైలజా, జ్యోతి, గంగాధర్, తిరుపతి పాల్గొన్నారు.

చంద్రయ్యపల్లిలో పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు

'గృహలక్ష్మి'ని వినియోగించుకోవాలి

నర్సంపేటరూరల్/నెక్కొండ, అక్టోబర్ 5: నిరుపేదలు గృహలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని చంద్రయ్యపల్లి సర్పంచ్ బరిగెల లావణ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జర్పుల వీరన్న సూచించారు. గ్రామంలో గృహలక్ష్మి పథకంలో మంజూరైన ఇంటి నిర్మాణాలకు ప్రజాప్రతినిధులు ముగ్గుపోసి, కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు బరిగెల నవీన్, ప్రధాన కార్యదర్శి మామిడి ఐల య్య, మాజీ సర్పంచ్‌లు పలకల లక్ష్మారెడ్డి, సముద్రాల సమ్మ య్య, 1వ వార్డు సభ్యుడు ఉప్పుల రాజు, మాజీ ఎంపీటీసీ బీ సునీత-రాజు, నాయకులు పెద్ది తిరుపతిరెడ్డి, బరిగెల కిశోర్‌కుమార్, రాచర్ల నాగరాజు, తిరుపతిరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు. అలాగే, నెక్కొండ మండలంలోని నెక్కొండ, అలంకానిపేట, టేకులకుంటతండాలో 'గృహలక్ష్మి' ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ జాటోత్ రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ సభలను జయప్రదం చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 5: డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి కూనమల్ల కొమ్మాలు కోరారు. నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ నెల 15, 16, 17న మహబూబ్‌నగర్‌లో మహాసభలు జరుగుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొర్ర సారయ్య, ఎస్‌కే సర్దార్, పూజారి రవి, నాగేశ్వర్, సంతోష్‌కుమార్, బుచ్చిరాములు, ఉమాదేవి, వెంకటేశ్వర్లు, రాజేందర్, లక్ష్మయ్య, రమేశ్, నరేందర్ పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి

ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

దుగ్గొండి/ఖానాపురం, అక్టోబర్ 5: రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలో మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి రూ. 20 లక్షల ప్రొసీడింగ్ కాపీని గురువారం సంఘం బాధ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం మండల బాధ్యుడు ఆకుల శ్రీనివాస్, మండల కన్వీనర్ శంకేసి రమేశ్, మండలాధ్యక్షుడు నీలం పైడయ్య, డివిజన్ నాయకుడు శంకేసి కమలాకర్, దుగ్గొండి అధ్యక్షుడు తొగరు వెంకటేశ్వర్లు, శంకేసి రాజ్‌కుమార్, కూస రాజు, భిక్షపతి, బండారి రాజు, దేవేందర్ పాల్గొన్నారు. అలాగే, ఖానాపురంలో అదనపు శ్మశాన వాటికను ఏర్పాటు చేయాలని సొసైటీ డైరెక్టర్ సాంబయ్య, ఉప్పు చంద్రయ్య, తౌట రమేశ్ కోరారు. ఖానాపురం శివారులోని ఆర్‌అండ్‌బీ రోడ్డు స్థలాన్ని కాపాడాలని కోరుతూ ఎమ్మెల్యే పెద్దికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కుందనపెల్లి వీరన్న, ఈర్ల రాములు, నారాయణ, ఉపేంద్రచారి, వీరన్న, తోట జగన్నాథం, మానెపల్లి సంపత్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ : ఎంపీపీ

యువకులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

ఖానాపురం, అక్టోబర్ 5: యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంపీపీ వేముల పల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలకేంద్రానికి చెందిన యువకులకు ఎంపీపీ క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుమనావాణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, సొసైటీ వైస్ చైర్మన్ వేణుకృష్ణ, సెక్రటరీ సుప్రజ, ఎంపీటీసీలు కవిత, భారతి, ఉపసర్పంచ్ కుమార్, శైలజ, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేశ్, విజయ్ పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ఖానాపురం, అక్టోబర్ 5: ఖానాపురం, రాగంపేటలో పత్తి, వరి పంటను గురువారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వరంగల్ శాస్త్రవేత్తలు డాక్టర్ జి.వీరన్న, డాక్టర్ బి.సతీశ్‌చంద్ర, డాక్టర్ డి.వీరన్న పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి పంటలో పచ్చదోమ, తెల్లదోమ, ఆకుమచ్చ తెగులు, తలమాడు తెగులు రసం పీల్చే పురుగులు ఆశించినట్లు గుర్తించారు. వరిని ఉల్లికోడు, కంకినల్లి తెగులు ఆశించిందన్నారు. నివారణ చర్యలను వివరించారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

దుగ్గొండి, అక్టోబర్ 5: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని గిర్నిబావిలోని మహాత్మా జ్యోతీబా పూలే గురుకుల పాఠశాల ప్రత్యేకాధికారి కూరోజు దేవేందర్ అన్నారు. ఇటీవల కమలాపురం ఎంజేపీటీలో నిర్వహించిన అండర్-14 జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో గిర్నిబావి ఎంజేపీటీ విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులతోపాటు పతకాలు సాధించారు. ఈ మేరకు గురువారం విదార్థులు, పీఈటీ సతీశ్‌ను దేవేందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అభినందించారు.